# 5 ఉపాధ్యాయుని సంసిద్ధత - వనరులు

పాఠ్యపుస్తకం, అభ్యసన సామగ్రి, బోధనావ్యూహం ఎంత గొప్పవైనప్పటికీ ఉపాధ్యాయుడు సరైన సంసిద్ధత లేకుండా బోధిస్తే 'బూడిదలో పోసిన పన్నీరు' అవుతాయి కదా! సరైన సంసిద్ధత లేకుండా బోధన చేసిన ఒక సన్నివేశాన్ని పరిశీలిద్దాం!

అది రాణినగర్ పాఠశాల. పిల్లలందరూ మధ్యాహ్న భోజన అనంతరం తరగతుల్లో కూర్చొన్నారు. పాఠశాల ప్రారంభమైన 5ని॥ల తర్వాత ఉపాధ్యాయుడు ఉదయ్ 4వ తరగతిలోనికి వచ్చాడు. ముందు వరుసలోని సంధ్యను పరిసరాల విజ్ఞానం .పాఠ్యపుస్తకాన్ని అడిగి తీసుకొని 'దంతాలు-పరిశుభ్రత' గురించి చదివి అర్థం చేయించే ప్రయత్నం మొదలుపెట్టాడు. పాఠం చెపుతుండగా 'దంతాలు - రకాలు' ఛార్టు పాఠశాలలో ఉన్నట్లు సారుకు గుర్తువచ్చింది. వెంటనే రమేష్ బీరువామీద సైన్స్ చార్ట్‌ల్లో దంతాల ఛార్టు ఉంటుంది. వెతికి తీసుకురా!' అంటూ ఆఫీసురూంకు పంపించాడు. రమేష్ చార్టు వెదికే పనిలో పడ్డాడు. ఉదయ్‌సారు పాఠంచెప్పడం కొనసాగిస్తూ 'ఇది చేయండి' అనే అంశంక్రింద 'మీ దంతాలను అద్దంలో చూసి ఎన్ని రకాలు ఉన్నాయో చెప్పండి. అనే కృత్యాన్ని చదివి వినిపించాడు. పిల్లలందరూ 'అద్దంలో చూద్దాం సార్' అన్నారు. 'అరే! అద్దం మనబడిలోలేదు. లతా! మీఇంట్లో అద్దం తీసుకురా!' అని పంపాడు. సార్ మళ్ళీ పాఠంచెప్పే పనిలో పడ్డాడు. రాజేష్ స్పందిస్తూ "సార్! ఉత్తరేణి పుల్లతో పళ్ళుతోమితే మంచిదట గదా! ఉత్తరేణిమొక్క ఎలా ఉంటుంది సార్? మన ఊళ్ళో దొరుకుతుందా? అని అడిగాడు.

ఉదయ్‌సార్‌కు కూడా ఉత్తరేణి మొక్క గురించి సరిగా తెలియదు. ఏం చెప్పాలో అర్థంగాక "దాని గురించి రేపు చూసుకుందాంలే! ఇప్పుడు ప్రశ్నలు చదవండి" అంటూ ముగించాడు. అప్పటి వరకు ఛార్టుకోసం వెళ్ళిన రమేష్! అద్దంకోసం వెళ్ళిన లత మాత్రం వాటిని వెదుకుతూనే ఉన్నారు.

**ఆలోచించండి............**


- ఇలాంటి సందర్భం మీకెప్పుడైనా ఎదురైందా?
- ఉదయ్‌సార్ పాఠం చెప్పడానికి సంసిద్ధుడైనాడా?
- ఉపాధ్యాయుడు సంసిద్ధుడు కాకుండా బోధిస్తే నష్టపోయేది ఎవరు? ఎలా?
- ఉపాధ్యాయుడు ఎందుకు సంసిద్ధుడు కావాలి?
- ఉపాధ్యాయుడు ఎలా సంసిద్ధుడు కావాలి?

ఉపాధ్యాయుని వృత్తిధర్మంలో అతి ముఖ్యమైనది సంసిద్ధతతో బోధించడం. అయితే ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకాన్ని

పరమావధిగా భావించి కొంత సమాచారాన్ని పిల్లలకు అందించడానికి పరిమితం కారాదు. బోధనలో పాఠ్యపుస్తకం కేవలం ఒక వనరు మాత్రమే.

**ఉపాధ్యాయుని సంసిద్ధత అంటే కేవలం పాఠ్యపుస్తకాన్ని చదవడం కాదు. జరుపవలసిన బోధనాభ్యసన ప్రక్రియపై సమగ్రమైన అవగాహనతో సిద్ధం కావడం.**

**ఉపాధ్యాయుని సంసిద్ధత**




©SCERT not to be republished

**ఉపాధ్యాయులకు సూచనలు :-**

- పాఠ్యపుస్తకంలోని జ్ఞానాన్ని పూర్తిగా అవగాహన పొందడంకోసం, Bio-Diversity, Agriculture, Environmental Studies వంటి అంశాలలో అవసరమైన పుస్తకాలను చదవాలి.
- ఇంటర్‌నెట్, వెబ్‌సైట్లనుండి తాజా సమాచారం పొందవచ్చు.
- సమకాలీన అంశాలపై పత్రికలు, మేగజైన్ల ద్వారా సమాచారం పొందవచ్చు.
- పిల్లలు అడగడానికి అవకాశం ఉన్న ప్రశ్నల గురించి ముందుగానే ఆలోచించాలి (ఊహించాలి). తగిన సమాధానాలను సిద్ధం చేసుకోవాలి.
- పాఠంలోని ప్రయోగాలను ముందుగానే చేసి చూడాలి. అవసరమైతే మార్పులు, చేర్పులు చేసుకోవాలి.
- క్షేత్ర పర్యటనలో అవసరమైనవాటికి తగినన్ని కృత్యపత్రాలు / సమాచార సేకరణ పట్టికలు సిద్ధంచేసుకోవాలి. అవసరమైన అనుమతులు పొందాలి. రవాణా, ఇతర ఏర్పాట్లును ముందుగానే చేసుకోవాలి.
- స్థానికంగా అందుబాటులో ఉన్న వృత్తినిపుణుల పేర్లు, ఏరంగానికి చెందినవారు, ఏ పాఠ్యాంశాలలో వారి సేవలు అవసరమవుతాయి, చిరునామా, మొబైల్ నెం. మొ॥లగు వివరాలతో జాబితా తయారు చేసుకోవాలి.
- పాఠశాలల్లో నిర్వహిస్తున్న వివిధ ఉత్సవాలు, జాతీయ దినోత్సవాల సందర్భంగా పిల్లలు చేసిన పనులు, కార్యక్రమాలను సంబంధిత పాఠం బోధించేసమయంలో వినియోగించుకోవాలి. సాధారణంగా ఇవన్నీ పాఠం బోధించే సమయంలోనే రావు కదా!

ఉదా॥
- ప్రపంచ నీటి దినోత్సవం
- ధరిత్రీ దినోత్సవం
- ప్రపంచ ఆరోగ్య దినోత్సవం
- జాతీయ జనాభా దినోత్సవం
- జాతీయ సైన్సు దినోత్సవం
- వృద్ధుల దినోత్సవం
- పక్షుల దినోత్సవం
- పర్యావరణ దినోత్సవం మొ॥నవి

వీటి నివేదికలు, కార్యక్రమాల ఆధారాలను పాఠ్యబోధనలో వినియోగించుకోవాలి.

- ప్రతినెల జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఉపాధ్యాయ సంసిద్ధతకు ఎంతో తోడ్పడతాయి. ఈ సమావేశాలలో ఉపాధ్యాయులు గ్రూపులుగా చర్చించుకొని తదుపరి మాసం కోసం బోధనా ప్రణాళికలు రూపొందించుకోవాలి.
- బోధనాభ్యసన ప్రక్రియ పిల్లల్లో ప్రశ్నించే నైపుణ్యం పెంపొందించేందుకు అనుసరించవలసిన వ్యూహంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.
- ప్రశంస, విలువలు వంటి సామర్థ్యాలను అంచనా వేయడానికి అనువైన వివిధ సందర్భాలను ముందుగానే సిద్ధంచేసుకోవాలి.

**పాఠశాల పనివేళలను ఉపాధ్యాయుని సంసిద్ధత కోసం వెచ్చించరాదు.** out of School Time **లోనే** Prepare**కావాలి**

© SCERT not to be republished

- బోధనాభ్యసన ప్రక్రియల్లో పిల్లలకు అందించవలసిన అదనపు సమాచారం, అనుబంధ సమాచారంతో ఉపాధ్యాయుడు ఒక నోటు పుస్తకంలో రాసుకోవాలి.
- పక్ష పత్రికలు, వార్తాపత్రికల్లోని అవసరమైన అంశాలను (Paper cuttings) సేకరించి బోధనకు అందుబాటులో ఉంచుకోవాలి.

## నూతన పాఠ్యపుస్తక బోధనకు అవసరమయ్యే వనరులు :-

- బోధన వనరులు అంటే ఏమిటి?
- నూతన పాఠ్యపుస్తకాల బోధనకు వనరులు అవసరమా? ఎందుకు?
- నూతన పాఠ్యపుస్తకాల బోధనకు ఏఏ వనరులు అవసరం?
- నూతన పాఠ్యపుస్తకాల బోధనకు వనరులను ఎలా సమకూర్చుకోవాలి?

బోధన అంటే ఉపాధ్యాయుడు బోధించడం విద్యార్థి వినడం కాదు, ఉపాధ్యాయుడు విద్యార్థికి సౌకర్యకర్తగా ఉండి విద్యార్థి శాస్త్రీయదృక్పథంతో పరిశీలిస్తూ, చేస్తూ, సమాచారం సేకరిస్తూ, జ్ఞానాన్ని నిర్మించుకోవడం. దీనికి అనుగుణంగా 4,5 తరగతుల పరిసరాల విజ్ఞానం పాఠ్యపుస్తకం రూపొందించడం జరిగింది. అదనపు సమాచారం, స్థానికనైపుణ్యం కల్గిన నిపుణులు మొదలగునవి కూడ వనరులు అనబడుతాయి.

పిల్లల అనుభవాలకు అవకాశంఇస్తూ వారిని ఆలోచింపజేయడం ద్వారా, పరిశీలింపజేయడం ద్వారా, సమాచారం సేకరింపజేయడం ద్వారా, ఆసక్తిగా బోధనాభ్యసన ప్రక్రియల్లో పాల్గొని జ్ఞాన నిర్మాణం జరిగేలా చేయడానికి ఈ వనరులు అవసరమౌతాయి.

ఈ బోధనా విధానానికి అణుగుణంగా ఉపాధ్యాయుడు సంసిద్ధుడై విద్యార్థుల స్థాయికి తగినట్టు విషయమును అందించుటకు వనరుల అవసరం ఎంతైనా ఉంది పరిసరాల విజ్ఞానం బోధించే ఉపాధ్యాయుడు కింది వనరులను సమకూర్చుకోవలసి ఉంటుంది.

1. మ్యాగజైన్‌లు/ పుస్తకాలు
   - ప్రయోగాలు నేర్పుదాం-నేర్చుకుందాం
   - CBSE - Text book
   - ఏకలవ్య Text books
   - దినపత్రికలలోని ఆర్టికల్స్
   - మాడ్యూళ్ళు మొ॥నవి

2. సైన్స్ ఫోరంలు
   - పిల్లలమర్రి సైన్స్‌ఫోరం - మహబూబ్‌నగర్
   - ఏకలవ్య సైన్స్‌ఫోరం - మధ్యప్రదేశ్

3. వనరుల కేంద్రాలు
   - SCERT - Hyd
   - Dist Science Centres

© SCERT not to be republished

| | | |
|---|---|---|
| | | • DIET |
| | | • MRC |
| | | • IASE |
| | | • Library మొ॥నవి |
| 4. | మానవ వనరులు | • ప్రాంతీయ వృత్తినిపుణులు |
| | | • విషయ నిపుణుల మొ॥నవి |
| 5. | మీడియా | • టెలికాన్ఫరెన్స్‌లు |
| | | • వీడియో కాన్ఫరెన్స్‌లు |
| | | • EVS విషయవారీ సిడీలు మొ॥నవి |
| 6. | వనరుల కేంద్రాలు | • www.trueknowledge.com |
| | | • sciencehub.com |
| | | • science.com |
| | | • missconcptionsim science.com |
| | | • sciencekids.com మొ॥నవి |

© SCERT not to be republished